www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 ఏప్రిల్ 2025

నిఘానేత్రం!

- జిల్లాలో భద్రతా వ్యవస్థ బలోపేతం
- 3 వేల సీసీ కెమెరాలు, 16,500 స్మార్ట్ లాక్స్ ఏర్పాటు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లాలో భద్రతను మరింత మెరుగుపరిచేందుకు జిల్లా ఎస్పి మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ముఖ్యమైన చర్యలు చేపట్టారు. ప్రజల భాగస్వామ్యంతో, వారి రక్షణను బలోపేతం చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఇళ్ల భద్రత పెంచేందుకు సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ స్మార్ట్ డోర్ లాక్ లను అందించి ప్రోత్సాహం అందిస్తున్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 3 వేల సీసీటీవీ కెమెరాలకు పైగా అమర్చారు. జిల్లా అంతటా 16,500 స్మార్ట్ డోర్ లాక్‌లను ప్రజలకు అందించారు.

సిసి కెమెరాలు

ప్రజల స్వచ్ఛంద ఆసక్తితో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలు వారి ఇంటి పరిసరాలను మరింత భద్రంగా మార్చడంతో పాటు, భద్రతా ప్రమాణాలను పెంచాయి. పోలీసుల అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ప్రజలు తమ స్వీయ రక్షణపై మరింత శ్రద్ధ పెట్టి, గృహ భద్రతను మెరుగుపర్చుకునే దిశగా ముందడుగు వేయాలని పోలీస్ శాఖ సూచిస్తోంది. నూతన నిఘా వ్యవస్థ ద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే అవకాశం లభించడంతో పాటు, రాత్రి సమయంలో కూడా స్పష్టమైన విజువల్స్ అందుబాటులో ఉండటం వల్ల అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు వేగంగా స్పందించేందుకు వీలుగా ఉంటుంది. జిల్లా ప్రజలు పోలీసుల సూచనలను స్వాగతించి, తమ ఇళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం భద్రతా ప్రమాణాలను మరింత మెరుగు చేసుకోవచ్చు 'జిల్లా ప్రజల రక్షణ మా బాధ్యత – మీ సహకారం మా శక్తి' అనే నినాదంతో భద్రతా పరిరక్షణ చర్యలను పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

స్మార్ట్ డోర్ లాక్స్

ఇంటి భద్రతను మరింత పటిష్టం చేయడానికి స్మార్ట్ డోర్ లాక్స్ ఒక వినూత్న పరిష్కారంగా మారాయి. ఈ స్మార్ట్ లాక్స్, దొంగతనాలను నిరోధించడంలో మాత్రమే కాకుండా, సమాజంలో భద్రతా అవగాహన పెంచడంలో కూడా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. చిత్తూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో, ఇప్పటి వరకు సుమారు 16,500 స్మార్ట్ డోర్ లాక్స్ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ స్మార్ట్ డోర్ లాక్స్, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఆధునిక తలుపు తాళాలు. ఇవి సాధారణ తాళాల కంటే భిన్నంగా పనిచేస్తాయి. స్మార్ట్ లాక్స్ ఇంటి భద్రతను పటిష్టం చేయడమే కాకుండా, ఎవరైనా అనుమతి లేకుండా తలుపు తెరవడానికి ప్రయత్నిస్తే వెంటనే అలారం మోగుతుంది. ఇది హెచ్చరికగా పని చేస్తుంది. ఈ హెవీ డ్యూటీ స్టీల్ అలారం ప్యాడ్‌లాక్, గాలి , నీటి ప్రభావానికి గురి కాకుండా వెదర్‌ప్రూఫ్ సాంకేతికతతో తయారు చేశారు. ప్రత్యేకంగా ఈ ప్యాడ్‌లాక్ లకు పిక్ రెసిస్టెంట్ కీహోల్ ఉండటం వల్ల దొంగల ప్రవేశాన్ని అడ్డుకుంటుంది.

జిల్లా పోలీసులు, ప్రజలలో స్మార్ట్ లాక్స్ పై అవగాహన పెంచడానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల్లో ఎస్‌హెచ్‌ఓలు పాల్గొని, లాక్స్ ఎలా ఏర్పాటు చేయాలి, వాటి ఉపయోగం, నిర్వహణ గురించి ప్రజలకు వివరాలు ఇస్తున్నారు. స్మార్ట్ లాక్స్ ఎలా పని చేస్తాయో ప్రత్యక్షంగా చూపించి, భద్రత కోసం తీసుకోవలసిన ఇతర జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు.

వేసవి సెలవులు - లాక్డ్ హౌసెస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్)

వేసవి సెలవులకు మీరు ఊరెళుతున్నారా? అయితే, మీ ఇంటి భద్రత కోసం ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌసెస్ మోనటరింగ్ సిస్టం) ను అమర్చుకోవడం లేదా మీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం మర్చిపోవద్దు..ప్రజలు అవసరాల నిమిత్తం ఇంటికి తాళం వేసి ఊళ్లకు వెళ్లే సందర్భాల్లో ఎల్‌హెచ్‌ఎంఎస్ వారి ఇళ్లకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ సాంకేతిక వ్యవస్థ తాళం వేసిన ఇళ్లను నిరంతర నిఘాలో ఉంచి, దొంగతనాల జరగకుండా సమర్థవంతంగా కాపలా కాస్తుంది. పోలీసు నిఘా ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ అమర్చిన ఇళ్లను ప్రత్యేకంగా గుర్తించి నిఘా పెట్టేలా వ్యవస్థ ఏర్పాటైంది. తాళం వేసిన ఇంట్లో అపరచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించే ప్రయత్నం చేస్తే, వెంటనే పోలీసులకు అలర్ట్ వెళ్లి తక్షణమే స్పందించేందుకు వీలవుతుంది. దాంతో, దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవచ్చు. ఈ సేవను పొందేందుకు ప్రజలు ఒక్క రూపాయి ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మీరు చేయాల్సింది ఒక్కటే: మీ స్మార్ట్‌ఫోన్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ బై ఏపీ పోలీస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, మీ ఇంటి వివరాలు నమోదు చేయడం. ఈ సులభమైన ప్రక్రియ ద్వారా, మీ ఇంటికి పోలీసుల నిఘా రక్షణ లభిస్తుంది.

డైయింగ్ యూనిట్లు వద్దు..

- రద్దయ్యే వరకు అజెండాలకు ఆమోదం లేదు
- అధికారులకు వీలుకాకుంటే పోరాడుతాం
- ఆగ్రహంతో కౌన్సిలర్ల నిరసన

డైయింగ్ యూనిట్లు వద్దని నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు

ప్రజాశక్తి -విజయపురం (నగరి): ' మిషన్ డైయింగ్, మాన్యువల్ డైయింగ్ యూనిట్లు ఏదైనా సరే ఊరిలో ఉండకూడదు.. దూరంగా నివాసేతర ప్రాంతాలకు తరలించండి..' అంటూ మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అజెండా తీర్మానం వాయిదా వేసి రోడ్డెక్కి నిరసనకు దిగారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఛైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మున్సిపల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. అయితే అధికారులు పొందుపరచిన అజెండాను వినడానికి కూడా తాము సంసిద్ధంగా లేమని డైయింగ్ యూనిట్ల కాలుష్య సమస్య పరిష్కారం అయిన తర్వాతే అజెండాలోని అంశాలు వింటాం..' అని అధికారులకు స్పష్టం చేశారు. దీనిపై కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డైయింగ్ యూనిట్లపై చర్యలు తీసుకోవాల్సింది పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాత్రమే.. వారు ఆరు యూనిట్లు సక్రమంగా ఉందంటూ కార్యాలయానికి లేఖ అందిందన్నారు. దీనిపై వైస్ ఛైర్మన్లు వెంకటరత్నం రెడ్డి, బాలన్‌లతో పాటు కౌన్సిలర్లు బీడీ భాస్కర్, దయానిధి, ఇంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్పరెడ్డి మాట్లాడుతూ 'సక్రమంగా ఉందంటే అది ఏ ఆధారంగా తేల్చారు?' అని ప్రశ్నించారు. గతంలో ఏ ప్లాంటు సక్రమంగా నిర్వహించడం లేదని మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తే నేడు బాగుందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తెలపడం విడ్డూరంగా ఉంది..' అన్నారు. అన్ని ప్లాంటులు మూసే అధికారం మీకు లేకుంటే చేతులెత్తేయండి.. ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి నిరసన తెలుపు తాం..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ మోహన్‌రాజ్ మాట్లాడుతూ 16 డైయింగ్ యూనిట్లు ఉంటే అందులో వైసిపికి చెందిన వారి ప్లాంట్లకు మాత్రమే సీల్ వేశారన్నారు. అన్ని డైయింగ్ యూనిట్లు మూసివేశామని అధికారులు చెబుతున్నారని అయితే టీడీపీకి చెందిన కొన్ని మిషన్ డైయింగ్, మాన్యువల్ డైయింగ్ యూనిట్లు నిర్వహణలో వున్నాయన్నారు. 'వైసీపీ వారి ప్లాంటు నుంచి విషం వస్తే టీడీపీ ప్లాంటు నుంచి అమృతం వస్తుందా?' అంటూ అధికారులను నిలదీశారు. ప్లాంటు ఏదైనా మూసి వేయాలి.. ఊరికి దూరంగా వెళ్లాల్సిందే..' అనడంతో కౌన్సిలర్లు అందరూ ఏకీభవించారు. ఓ దశలో సమావేశాన్ని బాయ్‌కాట్ చేయడానికి కౌన్సిల్ సిద్ధమైంది. దీనిపై ఛైర్మన్ పీజీ నీలమేఘం మాట్లాడుతూ పాలక వర్గంగా ఉన్నవారే బాయ్‌కాట్ చేయడం సబబు కాదన్నారు. డీఈ మాట్లాడుతూ కౌన్సిలర్లు హాజరైనట్లు రికార్డు ఉంటేనే గౌరవ వేతనం కూడా వస్తుందన్నారు. దీనిపై కౌన్సిలర్లు మాట్లాడుతూ ' కౌన్సిలర్ల మాటలకు గౌరవమే లేనప్పుడు గౌరవ వేతనం ఎందుకు? ప్రజలబాగు కోసం వేతనం వదులు కోవడానికి కూడా తాము సిద్ధం.. పోరాడటానికి సిద్ధం..' అయితే పద్ధతి ప్రకారం పోరాడుదాం..' అని ఛైర్మన్ తెలపడంతో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డైయింగ్ ప్లాంటులను తరలించే వరకు సమావేశం జరిగినా ఏ అంశానికి కౌన్సిల్ ఆమోదం ఉండదు.. వాయిదా తీర్మానాలే వేయాలి.. ఇందుకు అంగీ కారమా?' అని ప్రశ్నించారు. దీనిపై అందరూ ఏకీభవించడంతో హాజరు పట్టికలో మాత్రమే సంతకాలు చేసి తీర్మానాలు వాయిదా వేసి కౌన్సిల్ సమావేశం నుంచి బయటకు వచ్చి రోడ్డెక్కారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిలబడి నిరసన వ్యక్తం చేశారు. 'డైయింగ్ ప్లాంటులను దూరప్రాంతాలకు తరలించడమే మా ప్రధాన అజెండా..ఇది నెరవేరే వరకు ఏ అజెండాలకు ఆమోదం లేదు..' అంటూ కౌన్సిల్ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధిత మహిళను పట్టించుకోరా?

ట్రాన్స్‌కో అధికారుల తీరుపై నిరసన

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లె: విద్యుత్ షాక్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ట్రాన్స్‌కో అధికారులు పట్టించు కోవాలని, నెల రోజులుగా కొత్తఇండ్లు గ్రామం లో విద్యుత్ షాక్ సమస్య వున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మండలం లోని గంగి నాయని పల్లిలో గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని గంగినాయన పల్లి పంచాయతీ పరిధిలోని కొత్తఇండ్లు గ్రామా నికి చెందిన శివకుమార్ భార్య హేమావతి (23) గురువారం రాత్రి 9 గంటల సమయంలో ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. కుటుంబ సభ్యులు బైరెడ్డిపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రాత్రి సమయంలో డాక్టర్ అందుబాటులో లేక సరైన వైద్యం అందక ప్రైవేటు వాహనంలో మెరుగైన చికిత్స కోసం వికోట ప్రభుత్వాస్పత్రికి తరలించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై అగ్రహించిన గ్రామస్తులు 'విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం..' అంటూ శుక్రవారం ఉదయ నిరసన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా గ్రామంలో విద్యుత్ షాక్ సమస్య వుందని ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకె ళ్లినా ఏ మాత్రం ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పెను ప్రమాదం సంభవించక ముందే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

పరీక్షలకు మట్టి సేకరిస్తున్న అధికారి

ప్రజాశక్తి -గుడిపల్లి : నేల లోని సూక్ష్మ, స్థూల పోషకాలు, సేంద్రియ కర్బనం పరిస్థితి తెలుసు కోడానికి రైతులు భూసార పరీక్షలు చేయించు కోవాలని గుడుపల్లి మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు. గుడుపల్లి మండలం లోని రైతులకు ఉచిత భూసార పరీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కనమనపల్లిలో భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించే విధానం పరిశీలించి సూచనలు ఇచ్చారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడటం ద్వారా ఎరువుల పెట్టుబడి తగ్గించుకోవచ్చన్నారు. నేల భూసారం తగ్గి దిగుబడులు సరిగ్గా రావడం లేదని, అధిక ఎరువులు వాడటం ద్వారా నేల సాగుకు పనికి రాకుండా చౌడు భూములుగా మారుతున్నాయన్నారు. నేల పరీక్ష లు చేసుకోవడం ద్వారా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగిన చర్యలు తీసు కోవాలని సూచించారు. భూసార పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే భూసార పరీక్ష పత్రాలు అందిస్తారని తెలిపారు. వీటికి అనుగుణంగా రైతులు ఎరువులు వాడటం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -గుడిపల్లి: 33 / 11 కెవి కుప్పం , గుడ్ల నాయన పల్లి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రెస్కో అధికారులు శుక్రవారం తెలిపారు. కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని కొత్తపేట, దళావయి కొత్తపల్లి , మోడల్ కాలనీ , రూరల్ పరిధి పరమసముద్రం, కృష్ణ దాసనపల్లి, గుడుపల్లి పరిధి లో వెంకటపురం, అలుగుమానపల్లి గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని రెస్కో కుప్పంబాబు కోరారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి- పలమనేరు: జమ్ము కాశ్మీరులో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ న్యాయవాదులు పలమనేరు బార్ అసోసి యేషన్, పలమనేరు పరిరక్షణ సమితి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలమనే రు లో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద అన్ని ప్రజా సంఘాలు కలిసి భారీ మానవహారం ఏర్పాటు చేసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంతోనే మలేరియా నివారణ: కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజా చైతన్యంతోనే మలేరియా నివారణ సాధ్యమవుతుందని చిత్తూరు కార్పొరేష న్ కమిషనర్ నరసింహ ప్రసాద్ పేర్కొ న్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని శుక్రవారం చిత్తూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వీధుల్లో ఫాగింగ్ చేపట్టారు. డ్రైనేజీలలో దోమల వ్యాప్తి నియంత్రణకు ఆయిల్ బాల్స్‌ను విసిరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల అపరిశుభ్రత కారణంగా దోమలు వ్యాప్తి చెందుతాయని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటి కప్పుడు ఇంటిలో వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై విస్తృత అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సింగ్ హాస్టల్‌లో ఎస్ఐ కరిమునిస్సా విద్యార్థులకు శక్తి యాప్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందో వివరించారు. అత్యవసర సమయంలో ఒకే ఎస్‌వోఎస్ బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుందని, ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడు తుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్. ఐ మాట్లాడుతూ, "ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. 'మన భద్రత మన చేతుల్లోనే వుంది' అన్నారు. మహిళలు ఎదుర్కొనే అత్యవసర పరిస్థితుల్లో 112 నెంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజి సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలి: మేయర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్ అముద సంబంధిత అధికారులను ఆదేశించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం 'ప్రజా దర్బార్ లో' శుక్రవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల స్వీకరణ' కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ లు.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాలు, వీధి దీపాలు వంటి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం కార్యక్రమంలో మొత్తం 40 వినతులు, ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి, పరిష్కరించి నివేదికలను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, గుడిపాల తహశీల్దారు జయంతి, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి: కమిషనర్

ప్రజాశక్తి-కుప్పం టౌన్ :

కుప్పం పురపాలక సంఘం పరిధిలో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జీవోఎంఎస్ నెంబర్ 20 తేదీ 04.02.2025ని అనుసరించి ప్రజలకు సులభతరంగా భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేయడానికి పురపాలక సంఘం నూతన ఇంజనీరుగా లైసెన్సు పొందాల్సి వుందన్నారు. ఇందుకు సివిల్ విభాగంలో ఐటిఐ, డిప్లమా, బిటెక్ పూర్తి చేసిన వారు అర్హులని, ఆసక్తి గలవారు లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పురపాలక సంఘం కార్యాలయంలో సంప్రదిం చాలని తెలిపారు.

ఫైల్ దగ్ధం కేసు నిందితుడు మాధవరెడ్డి జిల్లా కోర్టుకు..

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:

మదనపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో ఫైల్ దగ్ధం కేసులో నిందితుడిగా వున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు మాధవరెడ్డిని శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు సిఐడి పోలీసులు చిత్తూరు జిల్లా కోర్టుకు తీసుకువచ్చారు. రిమాండ్ కు తరలింపుపై పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిఐడి సమర్పించిన ఫైళ్ల దగ్ధం కేసు పత్రాలను పరిశీలించి రిమాండ్ విధింపు పై సరైన ఆధారాలు చూపాలని సిఐడి పోలీసులకు సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఈనెల 19వ తేదీ పోలీస్ జిల్లా కార్యాలయంలో క్లాస్ ఫోర్ ఉద్యోగిగా పని పనిచేస్తున్న శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విధి నిర్వహణలో మృతి చెందిన శంకరయ్య కుమారుడు చంద్రబాబుకు శుక్రవారం అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు పోలీస్ సహాయనిధి లక్ష రూపాయలు, విడోఫండ్ 50 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో 'బి' సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భానుడి భగభగ..

నిర్మానుష్యంగా వున్న బంగారుపాళ్యం రహదారి

రహదారి నిర్మానుష్యం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం:

బంగారుపాలెం మండల కేంద్రంలోని భానుడు భగభగలకు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు 37 డిగ్రీలు ఎండ వేడిమి ఉండడంతో జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయట తిరిగేందుకు భయపడు తున్నారు. వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు గొడుగులు కాని, తలపై టోపీని వేసుకొని ఎండలో ప్రయాణం చేయాలని వీటిని పాటించకుండా తిరిగినప్పుడు వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఎక్కువ వుందని వైద్యులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

సోమలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి-సోమల:

ప్రభుత్వ పాఠశాల ల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సోమల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య పేర్కొ న్నారు. గత రెండు రోజులుగా పంచాయతీ పరిధిలోని గ్రామాలకు వెళ్లి తమ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని నాణ్యమైన విద్యను అందిస్తామంటూ మధ్యాహ్నం భోజనం పిల్లలకు సమవస్త్రాలు పాఠ్యపుస్తకాలు అన్ని ప్రభుత్వం సమకూ రుస్తుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ విద్యార్థులను చేర్పిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సోమల దళితవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులను ఒకటవ తరగతిలో తమ పాఠశాలలో చేర్పించాలంటూ కరపత్రాలు పంచి తల్లిదండ్రులను ఒప్పించి సోమల పాఠశాలలో చేర్పించారు.

యాదమరి: యాదమరి మండలం కాశిరాళ్ల గొల్లపల్లె హైస్కూల్ ప్లసలో 'మీ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించండి। అని మండలంలో తల్లిదండ్రులకు పాఠశాల కమిటీ ఛైర్మన్ నవీన్ కుమార్ పిలుపు నిచ్చారు. మా కె.గొల్ల పల్లె పాఠశాలలో పదవ తరగతి ఏడుగురు విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించి ,పాఠశాలలో టాపర్స్ గా దాక్షాయిణి563, హిమేష్555 మార్కులతో మండలంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని, ప్రభుత్వ బడిలో 27సంవత్సరాల పైగా బోధన అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని పిల్ల లకు మంచి డైనింగ్ హాలు, వంటగది, ఆధునిక మరుగు దొడ్లు, పచ్చని చెట్లు మధ్య చక్కని వాతవరణంలో బోధి స్తు న్నారని ఈ పాఠశాల లోనే చేర్పించాలని ప్రిన్సిపాల్, హెచ్‌ఎం ఎపి లలిత క్రమ శిక్షణ మారు పేరు అని, తమ పాఠశా లలోనే కాలేజి స్థాయిలో మంచి ఫలితాలతో ముందు కు సాగిపో తోందన్నారు.

పశువుల నీటి తొట్టె నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

మూగ జీవాలను రక్షించాలి: మాజీ జెడ్పిటిసి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మూగజీవాలపైప్రేమ పెంచుకుని వాటిని రక్షించాలని మాజీ జెడ్పిటిసి కళావతి మహేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్ల కట్టమంచి గ్రామంలో పశువులకు తాగునీరు అందించేందుకు నీటితో నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తోందని వాటి నిర్మాణానికి 33 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి నీటిని నిల్వ ఉంచి పశువులకు తాగునీటిని అందించే ఉద్దేశంతో చేపడుతున్నామని వేసవి తాపం నుండి పశువులను రక్షించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, కె రమేష్, వెంకటాద్రి, పి రమేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్మీకి యువత కార్యదర్శిగా సంపత్ కుమార్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : వాల్మీకి సంఘం చిత్తూరు జిల్లా యువత కార్యదర్శిగా సంపత్ కుమార్ ను నియమిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తనను నమ్మి జిల్లా యువత కార్యదర్శిగా నియమించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులకు, సహకరించిన నాయకులకు, కులస్తులకు ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తానని, ముఖ్యంగా ఎస్టీ పునరుద్ధరణ తోపాటు కుల సభ్యులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కృషి చేస్తానని తెలిపారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి-శాంతిపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తు న్న కుప్పం నియోజకవర్గం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతీపురం మండలంలో ఆసక్తి కలిగిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో ఎపిఆర్ కుమార్ తెలిపారు. చౌడంపల్లి గ్రామంలోని హార్టికల్చర్ కార్యా లయంలో త్వరలో ప్రారంభించనున్న శిక్షణ కేంద్రంలోని వసతులను ఎంపీడీవో పరిశీలించారు. మండలంలో రాళ్ళ బూదుగూరు, తుమ్మిశి మరియు చౌడంపల్లి గ్రామాలలో శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. దీనికి 380 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వడానికి సుశిక్షితులైన ట్రైనర్లను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. దీని ద్వారా మహిళలు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని వారి ఆర్థిక స్వావలంబనకు దోహద పడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం అర్హులందరికి ఉచిత కుట్టు మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.

ముగిసిన డాక్టర్స్ క్రీడల పోటీ

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో కొనసాగిన డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ శుక్రవారం ముగిసింది. ఉత్సాహభరితంగా కొనసాగిన పోటీలలో తరుణ్'స్ లెజెండ్స్ జట్టు, పురుషోత్తమ్'స్ పాంథర్స్ పై అద్భుత విజయం సాధించి 13వ ఎడిషన్ విజేతలుగా నిలిచినట్టు నిర్వాహకులు తెలిపారు. బెస్ట్ బ్యాట్స్‌మన్ ఆఫ్ ది టోర్నమెంట్ డా. కల్యాణ్, బెస్ట్ బౌలర్ ఆఫ్ ది టోర్నమెంట్ డా. సాయి కుమార్, బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది టోర్నమెంట్ డా. సాయి తరుణ్‌లు సొంతం చేసుకున్నట్టు తెలిపారు. ముగింపు సభలో పాల్గొన్న డీన్, ప్రిన్సిపాల్ డాక్టరు హెచ్ఆర్ కృష్ణారావు విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి: ఎస్ఐ

ప్రజాశక్తి- సోమల: ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని శివశంకర్ వాహనదారులకు అవగాహన కల్పించారు. శుక్రవారం సోమల సమీపంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద డ్రంకన్ డ్రైవ్ , హెల్మెట్ ధరించని వాహన చోదకుల వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల ప్రకారం ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని వాహన రికార్డులు తమ వెంట ఉంచుకోవాలని వాహన చోదకులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు. పలువురు ద్విచక్ర వాహన చోదకులకు బ్రీత్ అనలైజర్ ద్వారా మద్యం సేవించారా లేదా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం మంజూరు చేసిన 1 లక్షా 50 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం పట్టణంలో ఓ ప్రమాదంలో చందం గ్రామం హరిజనవాడకు చెందిన మురుగేష్ పెయింటర్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు కొన్ని రోజుల క్రితం మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ ఎంపిటీసీ డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేసుకోవాలి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: భూసార పరీక్షలు తోనే అధిక లాభాలు కలుగుతుందని జిల్లా వనరులు కేంద్రం వ్యవసాయ అధికారిణి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. గంగాధర నెల్లూరు: శ్రీరంగరాజుపురం మండలాల రైతులకు గంగాధర నెల్లూరు మండలం అక్కన్నగారి పల్లి గ్రామంలో భూసార పరీక్షలు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు నిర్వహించుకొని దానికి అను గుణంగా ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు భవాని, నర్మద, పలువురు ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది విఏఏ లు పాల్గొన్నారు.

అనర్హులకు ధృవపత్రాలు మంజూరు చేయొద్దు

ప్రజాశక్తి- కార్వేటినగరం : కార్వేటినగరం మండలం వన్నె కులానికి అనర్హులైన వారికి కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయకూడదని రాష్ట్ర ఎన్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోవతి, బాలసుబ్రహ్మణ్యం, ముని రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహశీల్దారు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నె రెడ్డి, వన్నె కాపు సంఘం ఆధ్వర్యంలో కొందరు, కొండల రేడ్లు వారు వన్నెకాపు వన్ని రెడ్డి ధృవపత్రాలు తీసుకుంటారని ఆరోపించారు. అలాంటి వారికి ధ్రూపత్రాలు మంజూరు చేయకూడదని తహశీల్దారుకు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో మండల వన్నెకాపు సంఘం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సభ్యులు దామోదర్ రెడ్డి విజయల రెడ్డి పెరుమాళ్ రెడ్డి కేకే మదన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనే ధ్యేయం..

ప్రజాశక్తి - తవణంపల్లి: దోమల బారి నుండి కాపాడుకునేందుకు దోమ తెరలు వాడాలని తవణంపల్లె పుర వీధుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు వేపాకు పొగ పెట్టుకుని తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారులు డాక్టర్ టిఎస్ మోహన వేలు , డాక్టర్ టి ప్రియాంక , డాక్టర్ పి వినయ్ కుమార్ , డాక్టర్ పి కేశవ నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, , ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: పరిసరాల పరిశుభ్రత పాటించకుండా అపరిశుభ్ర వాతావరణంలో మురుగు నీటి నిల్వలు ఉన్న ప్రాంతంలో దోమలు వృద్ధి చెంది మనుషులను దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ తదితర వ్యాధులు వస్తాయని, మలేరియా అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జయసింహ అన్నారు. ప్రభుత్వ వైద్యశాల ఎదుట శుక్రవారం ర్యాలీ నిర్వహించి మలేరియా నిర్మూలనపై అవగాహన కల్పించారు. చలితో కూడి జ్వరం వస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమరనాథ్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పూతలపట్టులో

పూతలపట్టు: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేయవచ్చునని సిహెచ్ఓ శ్రీనివాసమూర్తి అన్నారు. పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పురవీధుల్లో శుక్రవారం మలేరియా నిర్మూలనపై ర్యాలీ, అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు మలేరియా జ్వరం గురించి కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ చలి, జ్వరం వస్తే మలేరియా కావచ్చని వెంటనే తగిన వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరి: 'దోమలను అంతం చేద్దాం.. దోమ కాటు నుండి వచ్చే జబ్బుల నుంచి ప్రజలను కాపాడదాం..' అంటూ యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద శుక్రవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దోమల వ్యాప్తిని అరికడితే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని వైద్యాధికారి అనిల్ కుమార్ నాయక్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూపరువైజర్ లక్ష్మీపతి, సెల్వరాని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విజయపురం: మన ప్రయత్నంతో మలేరియా అంతం కావాలని వైద్యాధికారిణి విష్ణుప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వి జయపురంలో మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేస్తే మలేరియాను నియంత్రణ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంకు భారీ నిధులు మంజూరు

ప్రజాశక్తి-గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో బిటి రోడ్లు, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా సుమారు రూ.37 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఏపీ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

పేడ దిబ్బలు తొలగింపు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో రోడ్డు పక్కనే పేడ దిబ్బలు ఉండటాన్ని గుర్తించిన ఈవోఆర్డి లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి మేనక శుక్రవారం పంచాయతీలో పర్యటించి పేడ దిబ్బలు తొలగించేందుకు జెసిబి ద్వారా చర్యలు చేపట్టారు. స్వచ్ఛ పంచాయతీలో భాగంగా పంచాయతీ మొత్తం ఆరోగ్యకరమైన పరిసరాల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను తొలగించి పిచ్చి మొక్కలు తొలగించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఆవుల పల్లె పంచాయతీ చిన్న దేవల కుప్పం గ్రామ ప్రజలకు తాగు నీటి సౌకర్యం లేకపోవడంతో నెలరోజుల క్రితం పంచాయతీ వారు నూతన బోరును ఏర్పాటు చేశారు. ఒక లక్ష 35 వేల రూపాయలతో నూతన పంపుసెట్ కేబుల్ పైపులు తెచ్చి బోరుకు శుక్రవారం ఏర్పాటు చేశారు. 35 కుటుంబాలకు తాగునీరు అందింది. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ వారికి, సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటారు ఏర్పాటుతో తాగునీరు వస్తున్న దృశ్యం

బీమా పథకాలపై అవగాహన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కోఆర్డినేషన్ సమావేశంలో ఎంపీడీవో పురుషోత్తం దిశా నిర్దేశం చేశారు. ఉపాధి హామీ సిబ్బందికి ఈ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కోఆర్డినేషన్ సమావేశానికి ఏఓ నాగమణి , వెలుగు ఏపీఎం పరిసిరామి రెడ్డి, ఏపీఓ మీనా కుమారి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తవణంపల్లి: ఎంపీడీవో కార్యాలయంలోరెడ్డి బాబు అధ్యక్షతన, బ్యాంక్ మేనేజర్, ఏపిఎం రవికుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ వేతనదారులకు అందరికీ బీమా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, బీమా పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బాల రమ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

పెద్దపంజాణి: ఉపాధి హామీ పథకంలో రిజిస్టర్ అయిన ప్రతి వేతన దారుడిని కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన నమోదు చేయాలని ఎంపీడీవో బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ,వెలుగు సిబ్బంది, బ్యాంకర్లతో జీవిత బీమాపై సమావేశం నిర్వహించారు. క్షేత్ర సహాయకులు యుద్ధ ప్రతిపాదికన వేతనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజరు భవాని,యూనియన్ బ్యాంక్ మేనేజర్ షరీఫ్,మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి భాస్కర్,ఏపీ ఓ మురుగేషన్, ఏపీఎం మీరాబాయి,వెలుగు సీసీలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురంలో

ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన్ మురళి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఎస్ఆర్ పురం కొత్తపల్లి మిట్ట, కత్తెరపల్లి, దేవలం పేట, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపల్లి మిట్ట, ఇండియన్ బ్యాంక్ దేవళం పేట బ్యాంక్ అధికారులతో ఉపాధి హామీ సిబ్బంది లకు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బ్రీమా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు, ఏపీవో లలిత కుమారి ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.పొట్టెం వారి పల్లి యువ అధ్యాపకులు డాక్టరు పల్లెల దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బి కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో మండలం వెంగం వారి పల్లి పంచాయతీ అధ్యక్షుడిగా రమేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ప్రధాన కార్యదర్శిగా నారాయణప్ప, మండలం గౌనితిమ్మె పల్లి పంచాయతీ అధ్యక్షుడిగా రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, మండలం కడప నత్తం పంచాయతీ అధ్యక్షుడిగా దామోదర్ నాయుడు , ప్రధాన కార్యదర్శిగా రామచంద్రప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి కండువా కప్పి పూలమాలవేసి ఘన సత్కారం చేశారు.

భాను ప్రకాష్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి భాను ప్రకాష్ ఇటీవలి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 577 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. దీంతో భాను ప్రకాష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ స్వయంగా ఇంటికి వెళ్లి భాను ప్రకాష్ తల్లిదండ్రు లతో మాట్లాడి మిఠాయిలు అందజేసి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామానికి చెందిన పలువురు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు పాఠశాల ఉపాధ్యాయులు సైతం విద్యార్థి తమ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చాడని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.

భాను ప్రకాష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ బడుల్లో ప్రథమం రెడ్డి ప్రసన్న

ప్రజాశక్తి -పుంగనూరు: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పుంగనూరు అర్బన్, రూరల్ పాఠశా లలకు సంబంధించి ఎస్ రెడ్డి ప్రసన్న 600 మార్కులకు 589 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచింది. పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ ప్రతిభను చూపి ప్రైవేటుకు ధీటుగా మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఉత్తమ మార్కులు సాధించడంతో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రుద్రాణి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంఆర్సిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గా నారాయణస్వామి యాదవ్ కుమార్తె ఎస్ రెడ్డి ప్రసన్న ఉత్తమ మార్కులు సాధించడంతో పలువురు ప్రశంసించారు.

రెడ్డి ప్రసన్న

రెడ్డి ప్రసన్నను ప్రశంసిస్తున్న మండల విద్యాధికారి

గోవిందస్వామి ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: టిడిపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ అధ్యక్షుడిగా గోవింద స్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రామప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి మండల టిడిపి అధ్యక్షులు బి ఎమ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి అభినందనలు తెలిపారు.

సహకార సంఘాలు బలోపేతం చేద్దాం

ప్రజాశక్తి -సోమల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా విరివిగా రుణాలను అందజేసి తద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందేందుకు తోడ్పడాలని సబ్ డివిజనల్ అధికారి, పర్సనల్ ఇన్‌ఛార్జి ఈ రెడ్డప్ప అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రమైన సోమల లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులు సంఘ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో చిన్న రెడ్డప్ప మాట్లాడుతూ సోమల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 3261 మంది సభ్యత్వం కలిగి ఉన్నారని ప్రతి ఏడాది ఎనిమిది కోట్ల 55 లక్షల 758 రూపాయల టర్నోవర్ జరుగుతోందని ఇప్పటి వరకు రైతులకు నాలుగు కోట్ల 51 లక్షల 1230 రూపాయలు రుణాలు అందించామన్నారు. బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆది మోహన రెడ్డి మాట్లాడుతూ సేవింగ్ డిపాజిట్లు ఫిక్స్ డిపాజిట్లు చేసుకునే సౌకర్యం తమ బ్యాంకు పరిధిలో ఉందని తెలిపారు. మేనేజర్ నాగవేణి మాట్లాడుతూ రైతులకు అందించే వ్యవసాయ రుణాలు, రాయితీ ఎరువులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే ఆర్థికంగా లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని, సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా భూమి మానవులు ఆరోగ్యంగా ఉంటారని, అంతేకాకుండా వ్యవసాయ శాఖ తరపున కూడా విరివిగా రుణాలు వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ అందిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న అధికారులు

30న గంగ జాతర చాటింపు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరులో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న తిరుపతి గంగ జాతరను ఈ ఏడాది మే 15న నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆ మేరకు జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులతో పాటు, పట్టణ ప్రముఖులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీధర్ మీడియాకు జాతర విశేషాలు వివరించారు. ఈనెల 30న గంగ జాతర చాటింపు, మే 14న అమ్మవారి శిరస్సు మెరవణి, 15న అమ్మవారి విశ్వరూప దర్శనం, 16న అమ్మవారి జలధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, నాయకులు బ్రహ్మయ్య, కుట్టి, గిరి, అములు, మురళీకృష్ణ, సుబ్బు, అరుణ్, హరీష్, జగాలతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంగ జాతర ఆహ్వాన పత్రికలు, పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

సింగిల్ విండో పై విచారణ

ప్రజాశక్తి -విజయపురం: కోసలనగరం ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం (సింగిల్ విండో) ఇన్చార్జి సీఈవోపై ప్రత్యేకాధికారి రమణ శుక్రవారం విచారణ నిర్వహించారు. గోల్డులోను వివరాలు, సొసైటీలో కొత్తగా చేరిన వారి వివరాలు రికార్డులు పరిశీలించారు. అవినీతి ఆరోపణలపై సీఈవోను వివరణగా కోరగా కొందరు తమపై కక్ష సాధింపుతో కొందరు ఆరోపణలు చేస్తూ ఇలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నివేదికను ఉన్నత అధికారులకు పంపుతున్నట్టు తెలిపారు. అనంతరం రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో రజనీకుమారి, డీసీసీబీ బ్యాంకు సూపర్వైజర్ ఆనంద్, ఇన్చార్జి సీఈవో రాధ పాల్గొన్నారు.

అధిక దిగుబడినిచ్చే చెరకు సాగుచేయండి

- రైతుల శిక్షణా సమావేశంలో శాస్త్రవేత్త ఠాగూర్

ప్రజాశక్తి - విజయపురం: అధిక దిగుబడి, రసాయనాల, వాతావరణానికి అనుకూలంగా ఉండే చెరకు రకాలను సాగు చేయాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ కేఆర్ ఠాగూర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన విజయపురం మండల పరిషత్ కార్యాలయంలో చెరకు రైతులకు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరకులో 2009ఏ107, 2006వ223, 20096252, 2005టి16, 2016టి7 వంటి రకాలు మన వాతావరణానికి అనుకూలంగా ఉంటూ మంచి దిగుబడిని ఇస్తుందన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ పి. నాగమణి మాట్లాడుతూ చెరకు ముచ్చెలను – నాటే ముందు మలాథియా అనే రసాయన మందును రెండు మిల్లీ లీటర్లు లేదా ఇమిడా క్లోప్రైడ్ 0.25 మిల్లీలీటర్లు పాటుగా కార్బండిజమ్ 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి ముచ్చలను అర్ధగంట పాటు రసాయనంలో ముంచి తరువాత నాటు కోవాలన్నారు. అనంతరం ఎండ తీవ్రత ఉన్నప్పుడు చెరకు పంటలను ఎలా కాపాడుకోవాలి? జీవ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. సాగర్ షుగర్ ఫ్యాక్టరీ అధికారి రవి మాట్లాడుతూ చెరకును ఐదు అడుగుల దూరం వదలి నాటుకుంటే చిన్న ట్రాక్టరు ద్వారా దున్నుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచి రకాలు రైతులకు సరఫరా చేస్తామన్నారు. అనంతరం రైతులు చెరకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రజినీకుమారి, ఏఈవోలు – ప్రియ, పవిత్ర, రైతులు పాల్గొన్నారు.

సిఎం రుణం తీర్చుకోలేనిది

టిటిడి పాలక మండలి సభ్యులు శాంతారామ్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని టిటిడి పాలక మండలి సభ్యులు శాంతారామ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కుప్పం పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సమక్షంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టిడిపిని ప్రారంభిస్తే, ఆయన ఆశయాలను నిలబెడుతూ, క్రమశిక్షణ బద్ధంగా పార్టీని నడపడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన నాయి బ్రాహ్మణులకు సామాజికంగా గుర్తింపు కలిగిస్తూ రాష్ట్రంలో దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న దేవాలయాల కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారన్నారు. పేద నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు 25వేల రూపాయల వేతనాలను చెల్లించడానికి అంగీకరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణులు ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

క్రైం న్యూస్

నిందితుడికి జైలు శిక్ష

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మోటారు దొంగతనం కేసులో ఓ నిందితుడికి పది నెలల పది రోజుల సాధారణ జైలు శిక్షను పలమనేరు జడ్జి శుక్రవారం విధించారు. గంగవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నెంబర్ 91/2024 సెక్షన్.379 ఐపిసి 424/2024 కేసుకు సంబంధించి నిందితుడికి 10 నెలల పది రోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని సీఐ ప్రసాద్ తెలిపారు.

వ్యక్తి మృతిపై కేసు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : తాగిన మైకంలో కింద పడి వ్యక్తి మృతి చెందినట్లు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదు అయింది. టూ టౌన్ పోలీస్ కథనం మేరకు.. యాదమరి మండలం ముత్తు రామాపురానికి చెందిన తులసి కుమార్(40) చిత్తూరు నగరంలోని న్యూ బాలాజీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. 23వ తేదీ తాగిన మైకంలో తన భర్త తులసి కుమార్ ఇంట్లోని టైల్స్ కాలుజారి కింద పడి మృతి చెందినట్లు తులసి కుమార్ భార్య టూ టౌన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు దర్యాప్తు దర్యాప్తు చేపట్టారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి- పలమనేరు: జమ్ము కాశ్మీర్లోని ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఊచకోతకు నిరసనగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేపడుతూ పలమనేరులో అంబేద్కర్ సర్కిల్ నుండి టవర్ క్లాక్ వరకు టిడిపి నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద అందరూ కలిసి భారీ మానవహారం ఏర్పాటు చేసి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరిధర్ ,ఆర్ బి సి కుట్టి, కౌన్సిలర్ కిరణ్ రాయల్ నాగరాజు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఉగ్రవాదం నశించాలని మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు అన్నారు .శుక్రవారం మండల కేంద్రం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హిం చారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ అందాలను తిలకించేందుకు వెళ్లిన యాత్రికులపై విచక్షణారహితంగా తుపాకీలతో కాల్చి చంపడం చాలా దారుణమన్నారు. అనంతరం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన గౌడ్, ధరణి ప్రసాద్ , ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు , గిరిబాబు, రాధిక రవీంద్ర నాయుడు గురజాల సూరి నాయుడు పాల్గొన్నారు.

చిత్తూరు డెస్క్: ఉగ్ర దాడులను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ డీసీసీ బ్యాంకు ఉద్యోగస్తుల సంఘ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డప్ప ఆధ్వర్యంలో చౌడేపల్లి డిసిసి బ్యాంకు అధికారులతో విరామ సమయం నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగవేణి యూనిట్ కార్యదర్శి గీత సిబ్బంది ఆదిమోహన్ రెడ్డి హాస్య అప్రైజరు నాగార్జున బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరం : కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలి వద్ద టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ మాట్లాడుతూ ఉగ్రదాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, బిసి సంఘం అధ్యక్షులు రవియాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, హేమంత్ రెడ్డి బిజెపి నాయకులు రోహిత్, జనసేన సైనికులు యాతేశ్వర్ రరెడ్డి,సురేష్,రాఘవేంద్ర పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 54 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: పూతలపట్టు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. శుక్రవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విని సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. మొత్తం 54 ఫిర్యాదులు రాగా, వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సంబంధిత అధికారులను బదలాయించి వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి -విజయపురం : మండలంలోని ఎం ఆగరంలో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణలో గాయపడి తిరుపతి రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్న సుధాకర్‌ను శుక్రవారం వైసీపీ నాయకులు కుమారస్వామిరెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్య దర్శి పీఎస్ శ్యామ్‌లాల్ పాల్గొన్నారు.

వెంకటమ్మకు నివాళి

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : టిడిపి సీనియర్ నాయకులు కృష్ణయ్య తల్లి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ రాజశేఖర్ అవ్వ వెంకటమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ మరణ వార్త తెలుసుకున్న టిడిపి నాయకులు బాధితుల ఇంటి వద్దకు చేరుకుని, వెంకటమ్మ భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR

O.S. No. 45 of 2024

Between -- Aragonda Santhosh Reddy s/o A. Krishnamurthy Reddy aged about 61 years Hindu cultivation residing at Door no. 1-37,Irala village and mandal Chittoor district. **...Plaintiff**

And:-- Aragonda Vinayananda Reddy s/o A. Krishnamurthy Reddy aged about 67 years Hindu cultivation residing at Door no. 1-10, Ucco bank upstairs Irala village and mandal Chittoor district. **...Defendant**

NOTICE TO DEFENDANT / RESPONDENT :--

Please take notice that You the defendant in the above suit and respondent in **I.A.No. 154 of 2024** injunction petition both of them are posted for your appearance on **2-5-2025 at 10-30 A.M,** you may appear either in person or by an Advocate before the above Honourable court otherwise the matter will be decided in your absence basing on the material available on record.

S.SANKARA NAIDU,M com, LLB;
Advocate, Naidu buildings, Chittoor.